## క్లుప్తంగా

### జీడీసీసీ బ్యాంకును సందర్శించిన చైర్మన్



చైర్మన్ సీతారామాంజనేయులను సన్మానించిన బ్యాంకు అధికారులు

నరసరావుపేట: పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో గల జీడీసీసీ బ్యాంకును చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు శుక్రవారం సందర్శించారు. బ్యాంకులో రుణాల పంపిణీపై అధికారులతో సమీక్షించారు. బ్యాంకుకు వచ్చిన చైర్మన్ సీతారామాంజనేయులును బ్యాంక్ అధికారులు, సొసైటీల చైర్‌పర్సన్లు సన్మానించారు. బ్యాంకు డైరెక్టర్ ఒట్టికొండ ఆంజనేయులు, రొంపిచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ పచ్చవ రవీంద్రబాబు, బ్యాంక్ మేనేజర్ రజని, సూపర్‌వైజర్ రవి, చైర్‌పర్సన్ పోలకొమ్మ వెంకటరెడ్డి, సొసైటీల సీఈఓలు పాలిమేర వెంకటరెడ్డి, కంటు శ్రీనివాసరావు, నంద్యాల వీరారెడ్డి, కృష్ణారెడ్డి, రహీం పాల్గొన్నారు.

### ఇంటి నిర్మాణాలకు దరఖాస్తులు స్వీకరణ

శావల్యాపురం: సొంతంగా స్థలాలు కల్గిన వారు, నూతనంగా జగనన్న స్థలాలు మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు కోసం ఆయా గ్రామ సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని మండల గృహ నిర్మాణ శాఖాధికారి వై.వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏఈ మాట్లాడుతూ మండలంలోని 11 గ్రామ సచివాలయాల పరిధిలోని అర్హత కలిగిన లబ్ధిదారులు భార్యభర్తల ఇరువురు ఆధార్, రైస్‌కార్డు, ఇంటి నివేశిత పట్టాలకు సంబంధించిన ఆధారాలతో కూడిన జిరాక్స్‌లు సెల్ నంబరు తదితర సమగ్ర వివరాలతో దరఖాస్తు చేసుకుంటే సంబంధిత సచివాలయ ఇంజినీరు ఆన్‌లైన్ నమోదు చేస్తారన్నారు. గత వారం రోజుల నుంచి ఈప్రక్రియ జరుగుతుందని నేటి సాయంత్రం నాటికి తుది గడువన్నారు. అర్హులైన లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### ఈపూరు పీహెచ్‌సీ వైద్యుడి మృతి



డాక్టర్ డి.వాసు (ఫైల్)

ఈపూరు: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎండీ జనరల్ మెడిసిన్ వైద్యులుగా పనిచేస్తున్న డి.వాసు (51) శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. గత మూడు రోజుల క్రితం ఆరోగ్యం క్షీణించడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ వెళ్లగా ఆపరేషన్ చేసే క్రమంలో గుండెపోటుకు గురై మృతి చెందినట్లు స్థానిక వైద్యసిబ్బంది తెలిపారు. వైద్యుని మృతి పట్ల సహచర వైద్యులు, వైద్యసిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

### అభివృద్ధి పనుల పరిశీలన

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని 22వ వార్డులో జరుగుతున్న డ్రెయినేజీ, సీసీ రోడ్డు పనులను 22వ వార్డు కౌన్సిలర్ చాలవమడుగు చిన్నసైదా, 30వ వార్డు కౌన్సిలర్ షేక్ షకీలా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఈ చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### వృద్ధురాలికి పింఛన్ పంపిణీ



వృద్ధురాలికి పెన్షన్ అందజేస్తున్న వలంటీర్

రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లకు చెందిన వృద్ధురాలు ఏమిరెడ్డి తిరుపతమ్మ గతకొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరులో ఒక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. గ్రామ వలంటీర్ షేక్ రఫీ ఆమెకు వృద్ధాప్య పెన్షన్ ఇచ్చేందుకు ఇంటి దగ్గరకు వెళ్లగా ఆమె ఇక్కడ లేరని, గుంటూరులో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామ వలంటీర్ షేక్ రఫీ శుక్రవారం గుంటూరుకు బయలుదేరి ఆమె ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి పెన్షన్ అందజేశారు. ఈ విధంగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వృద్ధురాలికి పెన్షన్ అందజేసిన గ్రామ వలంటీర్ రఫీని గ్రామస్తులు అభినందించారు.

### కేజీబీవీని సందర్శించిన ఈఎండీపీ జోనల్ మేనేజర్

రొంపిచర్ల: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఈఎండీపీ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఈఎండీపీ జోనల్ మేనేజర్ చాగంటి బ్రహ్మం అన్నారు. మండలంలోని సంతగుడిపాడు కస్తూరీబా బాలికల పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించి మాట్లాడారు. భవిష్యత్ భారతదేశపు యువతదే అన్నారు. యువతకు ఈఎండీపీ కార్యక్రమాల ద్వారా దృఢమైన మనస్తత్వాన్ని పెంపొందించవచ్చన్నారు. ఈఎండీపీ ప్రోగ్రాం వల్ల విద్యార్థులు తరగతి గదుల్లో వ్యవహరిస్తున్న తీరులో మార్పు స్పష్టంగా కనపడుతుందని ప్రిన్సిపాల్ బాలశౌరీలు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్ బి.వి.ఎల్ ఆరాధ్య శర్మ, ఫెసిలిటేటర్ జి. నాగమణి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు

**మంత్రి విడదల రజిని**



ప్రజలకు కరపత్రాలు అందిస్తున్న మంత్రి విడదల రజిని

నాదెండ్ల: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న సువర్ణపాలన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికే సాధ్యమైందని మంత్రి విడదల రజిని చెప్పారు. గొరిజవోలులో శుక్రవారం మూడో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వ మూడేళ్ల పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అమలౌతున్న తీరును ప్రజలతో మమేకమై తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా రైతులకు కావల్సిన ప్రతి పథకాన్ని ఇంటి ముంగిటకే అమలు చేస్తున్నామన్నారు. వైఎస్సార్ రైతు భరోసా, అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, విద్యాదీవెన, విద్యా వసతి, వైఎస్సార్ ఆసరా, చేయూత, వాహనమిత్ర, లానేస్తం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుతో అన్ని వర్గాల్లో సంతోషాలు అందించారన్నారు. వైనాట్ 175 నినాదంతో జగన్ వచ్చే ఎన్నికల్లో మరోసారి ప్రజల ముందు కురానున్నందున అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతుతో మరోసారి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గొర్రెపాటి గృహలక్ష్మి, ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపీటీసీ గేరా సుహాసిని, మార్కెట్ యార్డు చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, వైస్‌చైర్మన్ మానుకొండ శ్రీనివాసవీరారెడ్డి, నాదెండ్ల సొసైటీ చైర్మన్ సింగారెడ్డి కోటిరెడ్డి, నాయకులు మద్దూరి కోటిరెడ్డి, కురుగుంట్ల వెంకటరెడ్డి, అల్లడి రవికుమార్, గొంటు ప్రభాకరరెడ్డి, అంకిరెడ్డి, బత్తుల సీతారామిరెడ్డి, జెట్టి బొల్లయ్య, చల్లా పుల్లారెడ్డి, గుర్రం ఉపేంద్ర, గద్దె ఆంజనేయులు, పోపూరి వింధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాలు అందించేందుకే గడప గడపకూ వస్తున్నాం

**ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు**



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

ఈపూరు: ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకునేందుకే గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేవో అని తెలుసుకున్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని గురించి వివరించారు. అలాగే ఒక్కొక్క కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు లబ్ధి పొందారని అన్నారు. వైఎస్సార్ చేయూత, అమ్మఒడి, కాపునేస్తం, రైతు భరోసా వంటి బృహత్తర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అలాగే అన్ని అర్హతలు ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. జీవీ ఆంజనేయులు తాను ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియడం లేదన్నారు. మరలా రాష్ట్రంలో వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడం తథ్యమని బ్రహ్మనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తుర్లపాటి చౌడయ్య, సర్పంచ్ బయ్యారపు రమ్యరవి, మండల పార్టీ అధ్యక్షులు కోపెల దేవరాజ్, శాఖమూరి బుచ్చయ్య, నర్సారెడ్డి, చిందుకూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పగ్గాలు చేపట్టిన పొడా చైర్మన్

- ప్రమాణ స్వీకారం చేయించిన డీఆర్వో
- పట్టణంలోని వీధుల్లో భారీ ర్యాలీ
- ర్యాలీలో ఓపెన్‌టాప్ జీపులో మంత్రి ఆదిమూలపు, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి, బొల్లా, మిట్టపల్లి



వేదిక వద్దకు ర్యాలీగా వస్తున్న దృశ్యం ఇన్‌సెట్‌లో.. ఓపెన్‌టాప్ జీపుపై మంత్రి ఆదిమూలపు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, మిట్టపల్లి

నరసరావుపేట: పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పొడా) చైర్మన్ మిట్టపల్లి రమేష్ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం పట్టణంలో మేళతాళాలు, బాణాసంచాల మోతల మధ్య వేలాది మంది వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులతో అంగరంగ వైభవంగా ర్యాలీ నిర్వహించారు. మిట్టపల్లి ఇంటి నుంచి ఓపెన్‌టాప్ జీపులో బయలుదేరిన భారీ ర్యాలీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గృహం వద్దకు చేరుకోగా ఆయనతో పాటు మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, బొల్లా బ్రహ్మనాయుడు జీపులోకి చేరారు. అందరూ ప్రజలకు అభివాదం చేసుకుంటూ వేలాదిమంది వెంటరాగా, పెద్దఎత్తున బాణాసంచా పేలుళ్లు, తీన్‌మార్ బ్యాండ్ మేళ ధ్వనుల మధ్య కొనసాగింది. మల్లమ్మ సెంటర్ మీదుగా మెయిన్‌బజారు గుండా శివునిబొమ్మ సెంటర్‌కు చేరుకోగానే శివుని విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసి హారతులను స్వీకరించారు.

అక్కడే ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు, జాతిపిత గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అభిమానులు క్రేన్ సహాయంతో నాయకులకు గజమాలను వేశారు. అక్కడి నుంచి పాతూరులోని సభావేదిక ఏర్పాటు చేసిన జమిందారు పంక్షన్ హాలుకు చేరుకొంది. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అధ్యక్షతన సభా కార్యక్రమం నిర్వహించగా పొడ చైర్మన్‌గా మిట్టపల్లిచే డీఆర్వో వినాయకం ప్రమాణస్వీకారం చేయించారు. మంత్రి ఆదిమూలపు, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, మద్దాలి గిరిధర్, నంబూరి శంకరరావు, ఆర్యవైశ్య నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాల అసోసియేషన్ చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, తహసీల్దార్ ఆర్వీ రమణ కుమార్, మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర, జెడ్పీటీసీ సభ్యులు పి. చిట్టిబాబు, పి.ఓబుల్‌రెడ్డి, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు ఎస్.సుజాతాపాల్, ఇయం స్వామి, సునీల్ కుమార్, చింతా కిరణ్ కుమార్, జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ వట్టికొండ ఆంజనేయులు, స్థానిక నాయకులు, మిట్టపల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలి

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రజిని**



గృహ సారథులకు మెటీరియల్ అందిస్తున్న వైద్య ఆరోగ్య శాఖా మంత్రి రజిని

నాదెండ్ల: దేశ చరిత్రలో సచివాలయ, వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ప్రభుత్వ పథకాలను, సుపరిపాలనను ప్రతి ఇంటికి దరిచేర్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిదేనని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని చెప్పారు. మండలంలోని గొరిజవోలు గ్రామంలో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగన్.. కార్యక్రమం నిర్వహించారు. మొదటిరోజు మండలంలోని గొరిజవోలు, చందవరం, సంకురాత్రిపాడు, జంగాలపల్లె, తూబాడు, చిరుమామిళ్ళ గ్రామాల గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రచార మెటీరియల్ పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిశీలకులు జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి రామాంజనేయులు పాల్గొన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ఇద్దరు గ్రామ గృహ సారధులతో పాటూ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా మూడున్నరేళ్ల కాలంలో 98 శాతం హామీలు నెరవేర్చినందున, ధైర్యంగా గృహ సారధులు, కన్వీనర్లు ప్రతి గృహాన్ని సందర్శించి వారితో మమేకం కావాలన్నారు. ఈ నెల 11వ తేదీన క్యాంపెయినింగ్ ప్రారంభించనున్నట్లు చెప్పారు.

పరిశీలకులు రాతంశెట్టి రామాంజనేయులు మాట్లాడుతూ గృహసారధులు గృహాలను సందర్శించేటపుడు యజమానుల అనుమతితోనే డోర్ స్టిక్కర్లు, కరపత్రాలు, ఫోన్ నెంబరు సేకరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గొర్రెపాటి గృహలక్ష్మి, జెడ్పీటీసీ మస్తాన్‌రావు, ఎంపీపీ తలతోటి రాణి, మార్కెట్‌యార్డు చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, వైస్ చైర్మన్ మానుకొండ శ్రీనివాసవీరారెడ్డి, ఎంపీటీసీ సుహాసిని, పార్టీ నాయకులు కురుగుంట్ల వెంకటరెడ్డి, మద్దూరి కోటిరెడ్డి, సింగారెడ్డి కోటిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడలకు కారుమంచి విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

శావల్యాపురం: జాతీయస్థాయి పోటీలకు మండలంలోని కారుమంచి గ్రామం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక కావటం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు చెరుకుపల్లి శంకర రంగారావు అన్నారు. శుక్రవారం ఎంపికైన విద్యార్థులతో అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గత నెల 28,29,30 తేదీల్లో కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ టోర్నమెంటు అండర్–14 బాలురు విభాగంలో మల్లాపరపు వినయ్‌కుమార్ (9వ తరగతి) మంచి ప్రతిభ కనపర్చినట్లు చెప్పారు. అలాగే అండర్–17 విభాగంలో బత్తుల యశ్వంత్ (9వ తరగతి) విద్యార్థి రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించటం పలువురుకు ఆదర్శంగా ఉందని మండలానికి, గ్రామానికి మంచిపేరు తెచ్చారన్నారు. అనంతరం ఇరువురును విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ అక్బర్, సర్పంచ్ మల్లాపరపు విశ్రాంతం, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, కారుమంచి సొసైటీ అధ్యక్షులు బొల్లా వెంకట సాంబశివరావు, పీడీ పాదిలి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కొండలరావు, కోటేశ్వరరావు, సురేష్ కుమార్, మాధవితల, కిషోరు ఉన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండండి



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు

రొంపిచర్ల: అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఎండీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మెడికల్ అండ్ హెల్త్, హౌసింగ్, ఐసీడీఎస్ అధికారులతో శాఖల వారీగా సమీక్షించారు. మండలంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న భూ రీసర్వే, గర్భిణులకు, చిన్న పిల్లలకు పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం, నాడు–నేడు, ఫ్యామిలీ డాక్టర్ ద్వారా అందే వైద్యసాకర్యాలు, గృహ నిర్మాణం పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండీవో మాధ్యూబాబు, తహసీల్దార్ అంకారావు, ఎండీవో కేపీ బాబురెడ్డి, ఏఈ జగన్‌మోహన్ రెడ్డి, డాక్టర్ స్వాతి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహ సముదాయంలో సౌకర్యాల కల్పన

- మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని
- లబ్ధిదారులు వెంటనే గృహాలను స్వాధీనం చేసుకోవాలి



టిడ్కో గృహ సముదాయం వద్ద అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

చిలకలూరిపేట: టిడ్కో గృహ సముదాయంలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. మంచినీటి చెరువుల మార్గంలోని 52 ఎకరాల్లో ఉన్న టిడ్కో గృహ సముదాయాన్ని అధికారులతో కలసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు ఇప్పటికే టిడ్కో గృహాలను లబ్ధిదారులకు స్వాధీనం చేసే ప్రక్రియ వేగవంతం చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు మెప్మా సిబ్బంది నుంచి సమాచారం వచ్చిన వెంటనే తమతమ గృహాలను స్వాధీనం చేసు కోవాలని చెప్పారు. టిడ్కో గృహాలకు వెళ్లే మంచినీటి చెరువు రోడ్డు, బైపాస్ రోడ్డు నుంచి వెళ్లే రెండు మార్గాల్లోనూ వీధి దీపాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించిన అంచనాలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేసి పనులు చేపట్టాలని విద్యుత్ అధికారులకు సూచించారు. రవాణా సౌకర్యం ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా విద్యుత్ మీటర్లు పొందని వారు వెంటనే రూ.450 చెల్లించి విద్యుత్ కనెక్షన్ పొందాలని చెప్పారు. ముఖ్యంగా లబ్ధిదారులు వెంటనే ఇళ్లలో చేరని పక్షంలో అవి మరమ్మతులకు లోనయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయిన లబ్ధిదారులందరూ వెంటనే ఇళ్లను స్వాధీనం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ తోట వెంకట రమణ, విద్యుత్ ఏఈఈ ఉమా మహేశ్వరరావు, టిడ్కో ఏఈఈ దాదావలి, 14వ ఆర్థిక సంఘం సభ్యుడు వడితే కోట్యా నాయక్, కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, అన్నపురెడ్డి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

### పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



మెటీరియల్‌ను అందజేస్తున్న ప్రిన్సిపాల్ నాగేశ్వరమ్మ, ఉపాధ్యాయులు, సభ్యులు

వినుకొండ(నూజెండ్ల): అబ్దుల్ కలామ్ తెరిస్సా సేవా సొసైటీ ఆధ్వర్యంలో నూజెండ్ల మండలంలోని పాత ఉప్పలపాడు గ్రామంలో గల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 150 మంది పదో తరగతి విద్యార్థినీలకు ఎస్ఎస్‌సీ ఇంగ్లిష్ మీడియం స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.నాగేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చగలిగే శక్తి ఒక్క చదువుకు మాత్రమే ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థినీ స్టడీమెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఫౌండర్ చందోలు నాగవాణి, ఎ.లలిత, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### చౌక్‌బాల్ పోటీలకు ఏఎంజీ విద్యార్థులు

చిలకలూరిపేట: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించటం అభినందనీయమని ఏఎంజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.లావణ్య చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చౌక్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్రస్థాయి చౌక్‌బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఏఎంజీ డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థినులు టి.జ్యోతిర్మయి, టి.అంజలి, ఎం.హదస్స విశేష ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలలో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థినులు ఈ నెల 4,5 తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించే జాతీయ చౌక్‌బాల్ పోటీలలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. విద్యార్థినులను శుక్రవారం ఏఎంజీ ప్రాంగణంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ మహంతి, ప్రిన్సిపాల్ లావణ్య అభినందనలు తెలిపారు.

# ఏఎన్‌యూ జట్టుకు ముప్పాళ్ల విద్యార్థులు





జట్టుకు ఎంపికైన విద్యార్థులు ఎల్. శ్రీకాంత్‌రెడ్డి, కె.భానుప్రకాష్‌లు

ఈపూరు: మండలంలోని ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన ఎంపీఈడీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎల్. శ్రీకాంత్‌రెడ్డి, బీపీఈడీ మొదటి సంవత్సరం చదువుతున్న కె.భానుప్రకాష్‌లు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పురుషుల టార్గెట్‌బాల్ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకట్రావు శుక్రవారం తెలిపారు. జనవరి 27వ తేదీన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వ్యాయామ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాలల టార్గెట్ బాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనపరిచిన వీరు వైజాగ్‌లోని గీతమ్ యూనివర్సిటీలో ఈ నెల 8,9 తేదీల్లో జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు అర్హత సాధించినట్లు ఆయన వివరించారు. ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, కళాశాల అధ్యాపకులు వై.సురేష్, ఆర్. బలరాంనాయక్, ఎం. సురేష్‌కుమార్, ఎం.దాసు అభినందించారు.

### ముగిసిన సిల్వర్‌జూబ్లీ వేడుకలు

యడ్లపాడు: మండలంలోని కొండవీడు గ్రామంలోని మేరిమాత చర్చి సిల్వర్ జూబ్లీ వేడుకలు శుక్రవారంతో ముగిశాయి. చర్చి ఫాదర్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ఆర్‌సీఎం గుంటూరు బిషప్ అన్నాబత్తుని భాగ్యయ్య పాల్గొని దివ్యబలిపూజను ప్రారంభించారు. చర్చికి ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ గావించారు.

# వైస్ ఎంపీపీగా యాంపాటి లక్ష్మి ఏకగ్రీవ ఎన్నిక



యాంపాటి లక్ష్మికి ధ్రువీకరణపత్రాన్ని అందజేస్తున్న ప్రిసైడింగ్ అధికారి మస్తానమ్మ

నరసరావుపేట రూరల్: నరసరావుపేట మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు–1గా అల్లూరివారిపాలెం ఎంపీటీసీ సభ్యురాలు యాంపాటి లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు–1 ఎన్నిక నిర్వహించారు. ప్రిసైడింగ్ అధికారి, ఏడీపీ మస్తానమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యక్షుడు ఎన్నిక సమావేశానికి 12 మంది ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు. ఉపాధ్యక్ష పదవికి ఎంపీటీసీ సభ్యురాలు యాంపాటి నామినేషన్ ఒక్కటే దాఖలు అయింది. చినతురకపాలెం ఎంపీటీసీ సభ్యుడు షేక్ మౌలాలి ఈమె అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించగా, కాకాని ఎంపీటీసీ దండా వీరాంజనేయులు బలపరిచారు. ఎన్నికల షెడ్యూల్ సమయంలో మరో నామినేషన్ దాఖలు కాకపోవడంతో యాంపాటి లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికై నట్టు ప్రిసైడింగ్ అధికారి మస్తానమ్మ ప్రకటించి ప్రమాణస్వీకారం చేయించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు–1గా ఎన్నికైన యాంపాటి లక్ష్మిని ఎంపీపీ మూరబోయిన సుబ్బాయమ్మ శ్రీనివాసరావు, ఎంపీడీవో వి.శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పదముత్తం చిట్టిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు మూరే రవీంద్రారెడ్డి, కనకా పుల్లారెడ్డి, వంపుగుడి జాన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అభినందనలు తెలిపారు.

### ఆహార నాణ్యతలో రాజీపడొద్దు

నాదెండ్ల: విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతలో రాజీపడొద్దని మండల ప్రత్యేకాధికారి బీజే బెన్ని చెప్పారు. శుక్రవారం ఆయన మండలస్థాయి అధికారులతో కలిసి నాదెండ్లలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. విద్యార్థులకు ఉదయం నుంచి సాయంత్రం వరకూ క్రమంగా అందుతున్న ఆహార విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల సత్తెనపల్లి ప్రాంతంలో ఆహారం కల్తీ అయి విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉపాధ్యాయులు జాగ్రత్తగా పనిచేయాలన్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ జాకీర్ హుస్సేన్, తహసీల్దార్ ఏవీ రమణ, ఎంఈవో ఆంజనేయులు, ఏవో హరిప్రసాద్, కేజీబీవీ ప్రిన్సిపల్ గురజాల మాధవీలత, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్ పేరిరెడ్డికి ఘననివాళి

నరసరావుపేట రూరల్: లింగంగుంట్ల మాజీ సర్పంచ్ పొన్నపాటి పేరిరెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వైఎస్సార్ జిల్లా వైద్యశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పేరిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పొన్నపాటి పేరిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. రాజుపాలెంలో చర్చి నిర్మాణానికి, ఆంజనేయ స్వామి దేవస్థానానికి విరాళాలు అందజేసారు. గ్రామానికి చెందిన ఇరువురు వికలాంగులకు ట్రైసైకిల్స్ పంపిణీ చేశారు. వికలాంగులకు, పేదలకు ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందజేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొన్నపాటి ఈశ్వరరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విజయకృష్ణారెడ్డి, న్యాయవాది నంద్యాల సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ చల్లా నారపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు

శావల్యాపురం: మండలంలోని గుంటుపాలెం గ్రామసచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం రూ.20 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మూఢవత్ ఆకాష్ తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏఈ మాట్లాడుతూ గుంటుపాలెం గ్రామంలో రూ.10 లక్షల నిధులతో సీసీ డ్రెన్స్ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. అందులో భాగంగా వయ్యకల్లు గ్రామ పంచాయతీకి కేటాయించిన రూ.10 లక్షల నిధులకు సంబంధించి పంచాయతీ తీర్మానం చేయాల్సి ఉందన్నారు. అలాగే మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో రూ.13 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు తుదిదశకు చేరినట్లు చెప్పారు. మండలంలోని కొత్తలూరు, కారుమంచి గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకంలో పైపులైను ద్వారా శుద్ధి చేసిన తాగునీరు ప్రజలకు అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. అందులో భాగంగా కొత్తలూరు గ్రామంలో రూ. 22 లక్షల వ్యయంతో పైపులైన్లు ఏర్పాటు చేయటంతో పాటు ఇంటింటి 180 నీటి కుళాయిలు పనులు జరుగుతు న్నాయన్నారు. అలాగే కారుమంచి గ్రామ పంచాయతీలో రూ.37 లక్షల వ్యయంలో చేపట్టిన జలజీవన్ మిషన్ పథకంలో 300 నీటికుళాయిలు పనులు తుదిదశకు చేరినట్లు చెప్పారు.